## ప్రగతిశీల భవన నిర్మాణ సంఘం మహాసభలను విజయవంతం చేయాలి : రాజు

**అమరచింత,నవంబర్ 03 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రగతిశీల భవన నిర్మాణ సంఘం రాష్ట్ర మహాసభలను ఈనెల 7న మక్తల్ పట్టణం లో నిర్వహిస్తున్నమని ఈ రాష్ట్ర మహాసభ లకు భవన నిర్మాణ కార్మికులు భారీగా తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని ప్రగతిశీల భవన నిర్మాణ సంఘం రాష్ట్ర నాయకులు సి.రాజు కార్మికులను కోరారు. గురువారం అమరచింత మండల పరిధిలోని నందిమల్లలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ సంఘం కార్మికులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు. అలాగే రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.



మహాసభల పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 03 ప్రభాతవార్త:** ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీలో బాగంగా గురువారం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష వనపర్తి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోదాంను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈవీఎం గోదాం వద్ద ఎప్పటిలాగే భద్రత కట్టుదిట్టంగా కొనసాగిం చాలని వనపర్తి తహసిల్దార్ రాజేందర్ గౌడ్ ను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపరిండెంట్ రమేష్ రెడ్డి, ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

# ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని వృత్తుల వారికి సబ్సిడీ రుణాలు

## మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 03, ప్రభాతవార్త:** ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని వృత్తుల వారికి సబ్సిడీ రుణాలను అందజేస్తూ, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి సూచించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శాలివాహన మాస్టర్ ట్రైనర్ (కుమ్మరి)లకు సబ్సిడీ కింద కుండల తయారీ విద్యుత్ యంత్రాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తుల జీవనాధారంగా జీవించే వారికి ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందిస్తుందని ఆయన తెలిపారు. వారు ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. అనంతరం ఖిల్లా ఘణపురం మండలంలోని ఆగారం, గట్టుకాడిపల్లి, తిరుమలాయిపల్లి, అల్లమాయిపల్లి, పెద్దమందడి మండలంలోని మంగంపల్లి మత్స్యశాఖ సహకార సంఘం సొసైటీలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పెబ్బేరు కు చెందిన తిరుపతయ్య ప్రమాదవశాత్తు మృతిచెందినట్లు ఆయన తెలిపారు. ఆయన కుటుంబానికి మణెమ్మకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, గ్రంధాలయ చైర్మెన్ లక్ష్మయ్య, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్, మత్స్యశాఖ అధికారి రెహమాన్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.




శాలివాహనులకు కుండల తయారీ విద్యుత్ యంత్రాలను అందిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి



నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న బీజేపీ పట్టణ నాయకులు

## టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థను ఖూనీ చేసింది

**వనపర్తి టౌన్,నవంబర్ 03 ప్రభాతవార్త:** మునుగోడు ఎన్నికల ఓటింగ్ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఎదేచ్ఛగా ఓటింగ్ కు వెళ్తుంటే డబ్బులు పంచుతున్న ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజాస్వామ్యాన్ని ఎన్నికల వ్యవస్థను ఖూనీ చేశారని బీజేపీ పట్టణ నాయకులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని కూడా నియోజకవర్గం నుండి బయటికి పంపించి ఎమ్మెల్యేలు మంత్రులు పోలీస్ వ్యవస్థ మద్దతుతో నియోజకవర్గంలోనే గ్రామాల్లో నే ఉండి ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని అన్నారు. సుంకిశాల గ్రామంలో ఒక ఎమ్మెల్యే దగ్గరనుండి కారులో నుంచి డబ్బులు తీసుకుంటే అక్కడున్న ఎస్ఐ కి పోలీసులకు సుంకిశాల గ్రామ బీజేపీ ఉపసర్పంచ్ ఆంజనేయులు నిలదీసి కార్లో డబ్బులు ఉన్నయని పోలీసులకు చెప్పిన పోలీసులు పట్టించుకోలేదని అన్నారు. ఎన్నికల్లో గెలవడం ఓడిపోవడం సహజం కానీ టీఆర్ఎస్ పార్టీ దేశంలో ఎన్నడు లేని విధంగా ఇలాంటి దురాగతాలకు పాల్పడడం సిగ్గుచేటని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు వ్యవస్థకు మాయని మచ్చగా పోలీసులంటే సమాజంలో గౌరవం లేకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందని వనపర్తి జిల్లా కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు బీఆర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కో కన్వీనర్ జింకల కృష్ణయ్య, ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పరుశురాం, శివారెడ్డి, జిల్లా దళిత మోర్చ అధ్యక్షుడు కుమార్, జిల్లా యువమోర్చ అధ్యక్షుడు అనుజ్ఞ రెడ్డి, జిల్లా మైనారిటీ మోర్చ అధ్యక్షుడు కరీం, జిల్లా అధికార ప్రతినిధి బాబు రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూరు రాములు, రాయన్న సాగర్, పట్టణ ఉపాధ్యక్షుడు విక్రమ్, లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి గోవిందు,జిల్లా సీనియర్ నాయకులు సామేల్, విష్ణువర్ధన్ రెడ్డి, సీఎం రాము, ఓంప్రకాషాచారి, దాస రాజుల ప్రవీణ్ కుమార్, ముదిరాజ్ మోర్చ పట్టణ అధ్యక్షుడు గజరాజుల తిరుమలేష్, యువమోర్చ ప్రధాన కార్యదర్శి రాజు భాయ్, జిల్లా మీడియా కన్వీనర్ విజయ్ సాగర్, రఘు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



:స్వామి వారికి విరాళాలు అందజేస్తున్న డీసీసీబీ చైర్మెన్ నిజాంపాషా

## లక్ష దీపోత్సవానికి భారీగా విరాళాలు

**నారాయణపేట ప్రతినిధి,నవంబర్ 03 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మాగనూరు మండలం నేరడగం గ్రామంలో ఈనెల 21వ తేదీన నిర్వహించే లక్ష దీపోత్సవ కార్యక్రమానికి నిర్వహించనున్నట్లు నేడుగం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీపంచమ సిద్ధ లింగమహా స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి చాలా మంది దాతలుగా భాగస్వాములైనవారు అన్నారు. అందులో భాగంగా గురువారం మక్తల్ పట్టణానికి చెందిన డీసీసీబీ చైర్మెన్ నిజాం పాషా రూ.5లక్షలు, మాజీ మార్కెట్ చైర్మెన్ నరసింహా గౌడ్ రూ.51వేలు, సాయిచంద్ర టీవీ షోరూమ్ జైపాల్ రెడ్డి రూ.25వేల, ఫర్టిలైజర్ వెంకట్‌రెడ్డి రూ.25వేలు, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి రూ.10వేల, ఆశిరెడ్డి రూ.10వేలు, పసుల విష్ణువర్ధన్ రెడ్డి రూ.10వేలు, ఎస్ఎల్‌వీ రాము రూ.5వేలుపంచమసిద్దులు మహా స్వాములకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్ గౌడ్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, జి.ఈశ్వరనయాదవ్ పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

### మున్సిపల్ చైర్మన్

**కల్వకుర్తి, నవంబర్ 03, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు శిథిలావస్థలో ఉన్న భవనాన్ని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. పాఠశాల యందు మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా మంజూరైన డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ నిర్మాణం చేయుటకు స్థలం లేనందున పాఠశాల హెచ్ఎం కోరిక పాత శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చమన్నారు.భవనాన్ని కూల్చివేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బావండ్ల మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధార్థ మహాదేవ్, ఉపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, వెంకట రమణ, శ్రీనివాస్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థినులకు సైకిల్స్ పంపిణీ

**కల్వకుర్తి, నవంబర్ 03, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని సిలార్‌పల్లి నుంచి కల్వకుర్తి పట్టణానికి విద్యాభ్యాసం కోసం ప్రతి రోజు నడుచుకుంటూ వస్తున్న విద్యార్థినుల ఇబ్బందులను గుర్తించిన కౌన్సిలర్ విజయలక్ష్మి కుమారుడు, టీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చిగుళ్లపల్లి సతీష్ 6 మంది విద్యార్థినులకు తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన సైకిల్స్‌ను పంపిణీ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా హజరై పంపిణీ చేశారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ చేయడం చాలా హర్షించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ షాన్ వాజ్‌ఖాన్, కౌన్సిలర్ చిన్న రాంరెడ్డి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన డిప్యూటీ సీఈఓ

**ఇటిక్యాల,నవంబర్ 03 ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా డిప్యూటీ సీఈఓ ముసాయిదా బేగం ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల అంగన్వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులలో సృజనాత్మకతను అడిగి తెలుసుకున్నారు. బరువు తక్కువ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ టీచర్ ను ఆదేశించారు. అంతేకాక పాఠశాలలో జరుగుతున్న పరీక్షల విధానాన్ని పరిశీలించారు.

# వనపర్తి జిల్లా శరవేగంగా అభివృద్ధి

- అనధికారిక కట్టడాలను 3రోజుల్లో కూల్చి వేయాలి
- ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణ అనుమతులు తప్పనిసరి
- అభివృద్ధికి ప్రజల సహకారం కావాలి

**మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 03 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, రోడ్ల విస్తరణ పనులు జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంబందిత అధికారులకు ఆదేశించారు. గురువారం ఐడీఓసీ స్టేట్ ఛాంబర్ లో రోడ్ల విస్తరణ పనులపై జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషతో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజెట్ ప్రకారమే రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేసినట్లు మంత్రి సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 90% పనులు పూర్తి చేసినట్లు మిగతా పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను, అదనపు కలెక్టర్ ను, జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. మున్సిపల్ పరిధిలో చేపట్టిన అధికారిక కట్టడాలను మూడు రోజుల లోపల కూల్చివేయాలని మున్సిపల్ అధికారులకు మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణ అనేమతులు తస్సనిసరి అని వాటిని పర్యవేక్షించాల్సిన బాద్యత అధికారుల దేనని ఆయన అన్నారు. వనపర్తి అభివృద్ధి కి ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు. విద్యుత్‌శాఖ ఎస్‌సీ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న విద్యుత్ స్థంబాల ఏర్పాటు పనులను వారం రోజుల లోపు పూర్తి చేస్తామని ఆయన మంత్రికి వివరించారు. అనంతరం పబ్లిక్ హెల్త్, ఆర్ అండ్‌బీ, పంచాయితీ రాజ్ శాఖలపై సమీక్ష నిర్వహించారు. రోడ్ డివైడర్ పనులు, బైపాస్ రోడు పనులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. త్వరలో మున్సిపాలిటీ అధికారులతో మున్సిపాలిటీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, పనుల పురోగతి పై చర్చించాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. చిట్యాలలో రెండు పడకల గదుల నిర్మాణాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ మీటర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆయన ఆదేశించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను అందంగా తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఆర్. లోక్‌నాథ్ రెడ్డి, జిల్లా ఎస్పీ అపూర్వరావు, మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్,ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, ఆర్ అండ్‌బీ, ఈఈ, దేశ్య నాయక్, పంచాయితీ రాజ్ ఈఈ మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మిషన్ భగీరథ, ఈఈ విజయభాస్కర్ రెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్ఈ నాగేంద్ర కుమార్, జిల్లా అధికారులు, కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, హాజరైన అధికారులు

## ఆ జిల్లా అధికారి రూటే సపరేటు..

- ఫిర్యాదు చేసినా పట్టించుకోరా..

**జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పీడీఎస్‌యు నాయకులు**

**నారాయణపేట ప్రతినిధి,నవంబర్ 03 ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖలోని బాలల సంరక్షణ విభాగంలో కాంట్రాక్ట్ ప్రతిపాదికన ఉద్యోగాలను భర్తీ చేశారు. ఈ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగులు అందరు నాన్ లోకల్ అభ్యర్థులే నారాయణపేట జిల్లా వాసులకు స్థానం లేకుండా పోయింది. అలాగే ఇప్పుడు ఉద్యోగాలు చేస్తున్నవారు పీజీ రెగ్యులర్ చేస్తున్నారు. అదే విధంగా పరీక్షలకు హాజరవుతూ విధులకు హాజరు అయినట్టు చూపించుకొని జీతాలు తీసుకుంటున్నారు. ఈ జీతాల విషయంలో అధికారుల వాటా ఉందని జిల్లా కలెక్టర్ దృష్టి కి అక్టోబర్ నెలలో తీసుకువచ్చాము కానీ కలెక్టర్ కూడా తమకు ఏమి తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇన్ని రోజులు గడిచిన వారి మీద ఎలాంటి చర్యలు లేవు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ నిభందనలకు వ్యతిరేకంగా డీడబ్ల్యూ గత కలెక్టర్ ఆధ్వర్యంలో లోపల స్థానికేతరులకు ఉద్యోగాలు ఇచ్చారు. వారు చదువుతూ విధులకు న్యాయం చేయకుండా ఇలా 1సంవత్సర కాలం పాటు జీతాలు పొందారు. ఈ సంఘటనపై పీడీఎస్‌యు, ఎస్ఎఫ్ఐ నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వివిధ పత్రికల లో ఈ సంఘటనపై దర్యాప్తు చేయాలని పలు సంఘాల నాయకులు చెప్పినా ఇంతవరకు స్పందన లేదు.గతంలో హరిచందన దృష్టికి తీసుకువెళ్లిన కూడా తమకు సంబంధం లేన్నట్లుగా ఉన్నారు. కొత్తగా వచ్చినా కలెక్టర్ శ్రీహర్ష దృష్టికి తీసుకువచ్చిన కూడా అదే పరిస్థితి ఉన్నది. ఇందులో అధికారుల హస్తం ఉందని కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది. ముఖ్యమంత్రి కేసీఆర్, నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి స్పందించి ప్రభుత్వాన్ని మోసం చేస్తూ జీతాలు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోగలరు ఐసీపీఎస్ నోటిఫికేషన్లు లేకుండా ఎలా భర్తీ చేశారో ఎంక్వయిరీ చేయాలి అని ఐసీపీఎస్ ఉద్యోగాల స్థానిక నారాయణపేట జిల్లా వాసులతో భర్తీ చేయాలని కోరారు.

## యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**ఇటిక్యాల,నవంబర్ 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎరువులు, పురుగుల మందులు అమ్మే ఫర్టిలైజర్ షాప్ లో యజమానులు ప్రభుత్వ నిబంధనలను పాటించి ఎరువులు క్రిమిసంహారక మందులు రైతులకు అమ్మాలని నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జోగులాంబ గద్వాల జిల్లా తనిఖీ అధికారి సంగీతలక్ష్మి ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని జింకలపల్లి స్టేజీలో గల పలు ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు క్రిమిసంహారక మందులు అమ్మిన బిల్లుల రికార్డులను పరిశీలించారు. ప్రతి రైతుకు కొనుగోలు చేసిన వాటికి రసీదులను తప్పకుండా ఇవ్వాలని ఆదేశించారు. తమ లైసెన్సులను ఇన్ క్లూజాన్ చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఓలు నాగేశ్వర్ రావు, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న తనిఖీ అధికారి సంగీతలక్ష్మి




అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడిన టిప్పర్

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు : ఎస్సై

**నారాయణపేట ప్రతినిధి,నవంబర్ 03 ప్రభాతవార్త:** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్ వి.రవి తండ్రి నరసింహులు పెద్దపోర్ల గ్రామం ఉట్కూరు మండలానికి చెందిన టీఎస్ 38 టీఓ 0360 అనే టిప్పర్ లో మాగనూర్ మండలం ఓబులాపూర్ వాగు నుండి అక్రమంగా అర్ధరాత్రి ఇసుక తరలిస్తున్న సమయంలో టాస్కోఫోర్స్ పోలీసులు మక్తల్ శివారులో దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై పర్వతాలు మాట్లాడుతూ ఎలాంటి పర్మిషన్ లేకుండా అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న డ్రైవర్ రవి, ఓనర్ రాజు లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మునుగోడులో కాంగ్రెస్ విజయం ఖాయం

**కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్**

**అమరచింత,నవంబర్ 03 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఘన విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్ ధీమా వ్యక్తం చేశారు. టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఓటర్లకు బంగారం, డబ్బులు మద్యం పంపిణీ చేసిన ప్రజ లు కాంగ్రెస్ వైపు ఉన్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కిందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా ల పేదలకు చేసింది ఏమి లేదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెప్పారు.

## దామరగిద్ద పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు

**నారాయణపేట,నవంబర్ 03 ప్రభాతవార్త:** గురువారం దామరగిద్ద పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారానికోసారి శ్రమదాన కార్యక్రమం నిర్వహించుకోవాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న పలు రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల పురోగతి, కేసుల దర్యాప్తు, వర్టికల్ వైస్ గా కేసులు ఆన్‌లైన్ నిర్వహణ వంటి వాటిని పరిశీలించి పలు సూచనలు చేశారు. దామరగిద్దలోని ప్రజలకు సైబర్ నేరాలు, డయల్ 100, షీటీమ్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి సిబ్బంది విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి సమయపాలన పాటించాలని, నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదుగా ప్రవర్తించి, న్యాయం జరుగుతుందని భరోసా కల్పించాలి, రిసెప్షన్ పలు ఫిర్యాదులను ఆన్‌లైన్ లో ఎంట్రీ చేయాలనీ అలాగే స్టేషన్ రికార్డ్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పూర్తి భరోసా ధైర్యం ఇచ్చేలా పోలీసు ఇన్వెస్టిగేషన్ నిర్వహించాలని అన్నారు. కేసుల దర్యాప్తు బాగా నిర్వహిస్తేనే నేరాల్లో నిందితులను శిక్షలు పడుతాయని తద్వారా నేరాలు తగ్గుతాయని అన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయాలని సిబ్బందికి తెలిపారు. ఫిర్యాదులపై త్వరగా స్పందిచకపోయిన కేసుల దర్యాప్తులో అలసత్వం చూపిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిర్యాదుదారుడు నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసేలా స్నేహపూర్వక వాతావరణ కల్పించాలని అన్నారు. బాదితుడు జిల్లాలో ఏ పోలీసు స్టేషన్ కు ఐనా ఏ సమయంలో అయిన, ఏ విధంగా పోలీస్ స్టేషన్ కు వస్తే త్వరితగతిన స్పందించి ఒకే రకమైన స్పందన చూపాలని బేసిక్, విజువల్ పోలీసింగ్ నిర్వహించాలని సిబ్బందిని కోరారు. పోలీస్ సిబ్బందితో ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ఆఫీసులో కలవచ్చునని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేయాలని, ఫ్రీ ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయాలన్నారు. సమస్యలు సృష్టించే వారిపట్ల కఠినంగా వ్యవహ ంచాలి, అవసరమైతే షీట్స్ ఓపెన్ చేయాలన్నారు. దొంగతనాల నివారణ కోసం సీసీ కెమరాలను పెంచడం, గుడుంబా, గుట్కా, గంజాయి లాంటి నిషేదిత పదార్థాల అమ్మకాలు, అక్రమ రవాణా నిరోదించడం కోసం సిబ్బంది బాగా పని చేయాలని అన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఆరుబయట మద్యం సేవిస్తే చర్యలు తప్పవు అన్నారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్‌తో, కళాబృందం అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రోడ్ యాక్సిడెంట్ జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆకస్మికంగా వాహనాలు తనిఖీ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెట్టు మెట్టుకో మలుపు..షాపు షాపుకు అవినీతి..

- రోడ్డు వెడల్పులో చిత్రవిచిత్రాలు..
- ప్రజాప్రతినిధుల లాలూచితనం జోక్యం
- అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు తప్పని బాధలు, నష్టాలు

**వనపర్తి టౌన్,నవంబర్ 03 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ ప్రజల విజ్ఞప్తి మేరకు గురువారం అఖిల పక్ష ఐక్యవేదిక నాయకులు రోడ్డు పనులను పరిశీలించి బిత్తర పోయారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఇన్నాళ్లకు రోడ్డు వెడల్పు అవుతుండడంతో సంతోషపడాలో లేక ప్రజా ప్రతినిధులు అధికారుల లాలూచీ తనానికి బాధపడాలో తెలియడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రోడ్డు వెడల్పును కింది స్థాయి ప్రజా ప్రతినిధులు నీరు కారుస్తున్నారని ప్రజలు ఆగ్రహం వెళ్లిబుచ్చుతున్నారని ఆయన అన్నారు. రోడ్డు వెడల్పులో మధ్య నుంచి 40ఫీట్లుగా నిర్ణయించి కాలువలు వేస్తున్నారని కానీ కొన్ని చోట్ల డబ్బు ఉన్న వారికి, ప్రజాప్రతినిధుల చుట్టాల వారికి మేలు చేసే విధంగా ఒకచోట 36ఫీట్లు ఒక చోట 42ఫీట్లు ఎలా తోస్తే అలా మలుపులు తిప్పుకుంటూ కాలువను ఏర్పాటు చేయడం వల్ల రోడ్డుకూడా అలాగే మలుపులు తిరుగుతూ పోతుందని ఆయన మండిపడ్డారు. కనుక తక్షణమే ఊర్లో ఉన్న ప్రజలు, కోటీశ్వరులు వాళ్లందరు ఒకటేనని అనుకొని రోడ్డు మధ్యలో నుండి 40ఫీట్లుగా చూస్తే నచ్చే విధంగా ఉండాలని ప్రజలు అఖిలపక్ష ఐక్యవేదిక కోరుతుందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష వీటిని గమనించి ఒకసారి రోడ్డు అంత పరిశీలించి చర్యలు తీసుకో వాలని లేనిచో పేద ప్రజలవి 42 ఫీట్లు, ఉన్న వారివి 38ఫీట్లు తీయడాన్ని హెచ్ఆర్సీలో, లోకాయుక్తకు ఫిర్యాదు చేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ చీర్ల చందర్, వైఎస్ఆర్‌పీటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, సమాధివాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జానంపేట రాములు, తెలుగుదేశం పాన్‌గల్ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ, సీపీఐ కార్యదర్శి రమేష్, వనపర్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు వెడల్పు పనులను పరిశీలిస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు



జోడో యాత్రకు వెళుతున్న ర్యాలీని జండా ఊపి ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు మహిపాల్‌రెడ్డి

## జోడో యాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**చౌటకూరు, నవంబరు 3, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రలో పాల్గొనేందుకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. యువత బైక్ ర్యాలీలో యాత్రలో పాల్గొనేందుకు తరిలారు. మండలం నుంచి తరలిన బైక్ ర్యాలీని మండలంలోని శ్రీ కాశి అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు యాత్రలో పాల్గొనేలా ముందస్తుగానే ప్రాణాళిక సిద్దం చేయడంతో ఆయా గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు తరలివచ్చారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్కల్ రమేష్, స్థానిక సర్పంచ్ వీరమణి మొగులయ్య, గారెల బాలయ్య, రామాగౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, రాజు, కొండాల వీరేశం, జైపాల్‌రెడ్డి, పెంటయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు విజిలెన్స్‌పై అవేర్‌నెస్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎపిజివిబి అధికారులు

**మనూర్, నవంబరు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు సెంట్రల్ విజిలెన్స్ అవే ర్‌నెస్‌పై గురువారం ఎపిజివిబి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే నీతి, నిజాయితీలను అలవర్చుకునేలా పోషకులు కథలను చెబుతూ ఉండాలన్నారు. అధికారులు తమ విధి నిర్వాహణను అంకిత భావంతో నిర్వహించకపోవడం అవినీతికి పాల్పడట్టేనన్నారు. ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన ఉత్సవాలను పురష్కరించుకుని కేంద్ర ప్రభుత్వం చేసిన ఆదేశాల మేరకు విద్యార్థులకు మోటివేట్ చేస్తున్నామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరిక మేరకు సిఎస్ఆర్ నిధులను పాఠశాలకు కేటాయించి అవసరమైన సేవలను నెరవేర్చుతామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు యాదగిరి, చంద్రకాంత్, లక్ష్మణ్, మల్లికార్జున్, దన్‌సింగ్, రాజు, చంద్రశేఖర్, కిష్టయ్య, భీమ్‌రావు, సంగ్రామ్, రామకృష్ణారెడ్డి, విజయకుమార్ పాటిల్,విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన నాయకులు



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకుల దృశ్యం

**మనూర్, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలానికి బదిలీపై వచ్చిన తహసీల్దార్ తారసింగ్‌ను మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మణ్, జడ్పీటిసి తనయుడు నాగేందర్, సర్పంచ్ వ శివాజీరావు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నాగప్ప మాలిపాటిల్, ఎంపిటిసి సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు శివశంకర్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ముజీబ్ పటేల్, టిఆర్ఎస్ నాయకులు సుధాకర్, నర్సింలు, సంజీవ్, రాజ్ కుమార్, మోషిన్, మున్నన్, మల్లేశ్, విఠల్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## డిసెంబరులో హరతి సాంకేతిక జాతీయ సదస్సు

**నవంబరు 20లోగా పేర్ల నమోదు చేసుకోవాలి**

**పటాన్‌చెరువు, నవంబరు 3, ప్రభాతవార్త:** డిసెంబరు 8, 9వ తేదీలలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో గ్రీన్ టెక్నాలజీస్ ఫర్ సస్టెయినబుల్ ఫ్యూచర్ అనే అంశంపై రెండు రోజులు పాటు జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు సదస్సు నిర్వాహకురాలు డాక్టర్ ఎం కిరణ్మయి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యర్థ నిర్వహణ, పునర్వినియోగం, నీటి నుంచి శక్తిని ఉత్పత్తి చేయడం, నీటిఓ శుద్ధికరణ, విద్యుత్ వాహనాలు, పర్యావరణ నివారణ, పురుత్పాదక ఇంధన వనరులు, పర్యావరణ వ్యవస్థ సేవలు మొదలైన వాటిపై పరిశోధక వ్యాసాలను ప్రచురించవచ్చన్నారు. సదస్సలో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న వారు ఈ నెల 20వ తారీఖు లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాల కొరకు 9966026489లో సంప్రదించాలని డాక్టర్ కిరణ్మయి సూచించారు.

## సంగమేశ్వరుడి ఆదాయం రూ.19 లక్షలు



కేతలి ఆలయంలో హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, నవంబరు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవితో కొలువుండి నిత్య పూజలందుకుంటూ భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ కేతకి సంగమేశ్వరుడి ఆలయంలో గురువారం భక్తులు సమర్పించిన హుండీని లెక్కించారు. ఆలయ ఇఓ పర్యవేక్షణలో ఇసి కెమెరాల నిఘాలో భక్తులు సమర్పించుకున్న మొత్తాని లెక్కించారు. గత 70 రోజులుగా ఆలయానికి చేరుకున్న భక్తులు హుండీలో వేసిన నగదును లెక్కించగా 19లక్షల 22వేల 410 రూపాయలు లెక్కించినట్లు ఆలయ ఇఓ వివరించారు.

## అవినీతి నిర్మూలనపై యుబిఐ అధికారుల అవగాహన

**ఘట్‌కేసర్, నవంబర్ 3, ప్రభాతవార్త:** బ్యాంకుల్లో ఋణాల మంజూరుకు సంబంధించి ఏలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకత పాటిస్తున్నా మని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా డిప్యూటి జనరల్ మేనేజర్-సి కింద్రాబాద్ రీజినల్ హెడ్ సిఎస్.జనని తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని కేంద్రీయ విద్యాలయలో గురువారం ఘట్‌కేసర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ఆమె ము ఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె విద్యార్థులకు అవినీతి ని ర్మూలన, లంఛగొండితనం నిర్మూలనపై అవగాహన కల్పించారు. విధి నిర్వహణలో అవినీతికి తావులేకుండా సేవలందిస్తామని దేశంలో అవినీతి నివారణకు అందరూ కృషి చేయాలని అధికారులు, టీచర్లు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. బ్యాంకుల్లో అధికారులు లంచాలు డిమాండ్ చేస్తే ఫి ర్యాదు చేయాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో యుబిఐ డిప్యూటీ రీజీనల్ హెడ్ కెవి.చంద్రశేఖర్‌రావు, చీఫ్ మేనేజర్ కెపి.ఆచారీ, వివేక్, సీని యర్ మేనేజర్ పి.విక్రాంత్, ప్రాంతీయ అధికారి జయ, ఘట్‌కేసర్ బ్రాంచ్ మేనేజర్ రఘు పాల్గొన్నారు.

### ఎస్‌బిఐ ఆర్‌సెటి శిక్షణ కేంద్రం ఆవరణలో

# జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం



జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 3, ప్రభాతవార్త:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో సంగారెడ్డి పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచి, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నాడు సంగారెడ్డిలోని ఎస్‌బిఐ ఆర్‌సెటి శిక్షణ కేంద్రం ఆవరణలో జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు ఆయా బ్యాంక్‌లలో వివిధ స్కీమ్స్ ద్వారా అందిస్తున్న రుణ సదుపాయాల గురించి వివరించారు. ముఖ్యంగా సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ అకౌంట్‌బుక్స్, ఏటీఎం పిన్ నెంబర్ లను అప్రమత్తంగా ఉంచుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ తొందర పడి ఎవరికి ఆ వివరాలను ఇవ్వరాదని తెలిపారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు, రిజర్వ్ బ్యాంక్ అబుడ్స్‌మెన్ టోల్ ఫ్రీ నెంబర్ 1448 లకు ఫోన్ చేయాలని సూచించారు. ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనేజేషన్ కలాజాత వారు మ్యాజిక్ షో ద్వారా, మాటల ద్వారా, పాటల ద్వారా గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో బ్యాంకులు అందిస్తున్న సేవలు, సైబర్ మోసాలు ఏ విధంగా జరుగుతున్నాయి. సైబర్ మోసాలకు గురికాకుండా ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం గోపాల్‌రెడ్డి, ఎస్‌బి ఆర్‌సిటి డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ కామేశ్వరి, గ్రామ ప్రజలు, ఎం.వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనేజేషన్ కళాజాత బృందం సభ్యులు విజయ్ (మేజిషియన్), మహేష్ (డప్పు), చిరంజీవి (సింగర్), ప్రశాంత్ కుమార్ (డాన్సర్) తదితరులు పాల్గొన్నారు.



రైతు ప్రభును సన్మానిస్తున్న వ్యవసాయ అధికారుల దృశ్యం

## రైతు ప్రభును సన్మానించిన అధికారులు

**న్యాల్‌కల్, నవంబరు 3, ప్రభాతవార్త:** వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంటల్లో దిగుబడిని అందుకుంటూ తోటి రైతులకు ఆదర్శంగా ఉన్న రైతు బిజిలిపురం ప్రభును వ్యవసాయ అధికారులు ఘనంగా సన్మానించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో తొలి మారు అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుకు వ్యవసాయ అధికారులు శ్రీకారం చుట్టిన విషయం పాఠకులకు విధితమే. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో రైతు ప్రభు వ్యవసాయ అధికారులు సూచించిన పద్ధతితో పత్తిని సాగు చేశాడు. గురువారం రైతు ప్రభు సాగిన పంటను నూజివీడు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్షేత్ర సందర్శన, అధికసాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై అవగాహన, అధిగ దిగుబడికి పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. పంటల సాగులో రైతులు లేవనెత్తిన పలు సమస్యలకు అధికారులు నివృతి పర్చారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేసుకుంటే ఎకరాకు 3 క్వింటాల పంట దిగుబడి అధనంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో నూజివీడు కంపెనీ అధికారులు వీరేందర్, సంజయ్, అనిరుధ్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి ఎన్ లావణ్య, ఏఈఓలు సాయిలు, షరీఫ్, ఈనా, అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేస్తున్న మండలంలోని హద్నూర్ గ్రామ రైతులు శంభునోళ్ల గుండారెడ్డి, నర్సింహారెడ్డి, రుక్మాపూర్ రైతులు బసన్న, ధన్‌రాజ్, హీరాలాల్ నర్సింగ్, శ్రీనివాస్‌రెడ్డి, శివుస్వామి, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## నూజువీడు ఆర్మిత పత్తి రకంతో అధిక లాభాలు

**ఏరువాక కేంద్రం సమన్వయకర్త రాహుల్ విశ్వకర్మ**

**జోగిపేట, నవంబర్ 03,ప్రభాతవార్త:** నూజువీడు వారి ఆర్మిత ఎన్సీఎస్ 2778 రకం పత్తి పంటను సాగు చేయటం ద్వారా రైతులు అధికా లాభాలు పొందవచ్చని ఏరువాక కేంద్రం సమన్వయకర్త రాహుల్ విశ్వకర్మ పేర్కొన్నారు. గురువారంనాడు మండల పరిధిలోని చింతకుంటలో సాగు చేస్తున్న ఈ రకం పత్తి పంటను వ్యయవసాయశాఖ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం రైతువేదికలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రకం పత్తి గులాబీ పురుగుతో పాటు అనేక చీడపీడలను సమర్థవంతంగా తట్టుకుంటుందని తెలిపారు. పత్తి దిగుబడి కూడా ఒకేసారి వస్తుందన్నారు. అంతేకాకండా మిగతా పత్తిలా కాకుండా ఇది కేవలం 140 రోజుల్లో దిగుబడి వస్తుందని, తద్వారా రైతులు రెండో పంటను కూడా వేసుకోవచ్చని తెలిపారు. ఈ రకం పంటను వేసుకునే రైతులకు నూజువీడు కంపెనీవారు ఎకరాకు నాలుగువేలు ప్రోత్సహకాన్ని కూడా అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరిత, ఏడిఏ అరుణ, ఏవో విజయరత్న, ఏఇఓ అనిత, నూజువీడు ప్రతినిధులు జయకుమార్, శివలు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ మహిపాల్‌రెడ్డి

**సిర్గాపూర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** వరి కొనుగోలు కేం ద్రాల్లో దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సిర్గా పూర్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డిలు అన్నారు. గురువారం సిర్గాపూర్ మండల పరిధిలోని పో చాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లా డుతూ తెరాస ప్రభుత్వం రైతుల కొరకు ఆయా మండల కేంద్రాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. జిల్లాలో 247 కేంద్రా లు ఏర్పాటు చేయాలని అధికారులు ప్రణాళికలు సి ద్ధం చేశారు. వర్షకాలంలో ఎక్కువ వర్షాలు కురియడంతో రైతులు ఎక్కువగా వరి పంటలను వేశారని ఆయన అన్నా రు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం వడ్లను కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు భయాందోళ నకు గురికావద్దని వారు భరోసా ఇచ్చారు. రైతు సమన్వ య సమితిఅధ్యక్షులు కృష్ణమూర్తి,పోచాపూర్ ఎంపీటీసీ రాములు, పోచాపూర్ మాజీ ఎంపీటీసీ కృష్ణగౌడ్, రైతుల తు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**చౌటకూరులో ..**



చౌటకూరులో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చౌటకూరు, నవంబరు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో డిసిఎంఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ కిష్టయ్య, సర్పంచ్ వీరమణి మొగులయ్యలు ప్రారంభించారు. ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాళుకు 2060, కామన్ గ్రేడ్ ధాన్యం 2040 రూపాయలకు కొనుగోలు చేస్తారని కొనుగోలు కేంద్రం ఇంచార్జి వంశీ కిరణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సరిత భూపాల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో రుద్రాభిషేకం పూజలు

**న్యాల్‌కల్, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలో కార్తీక మాసాన్ని పురష్కరించుకుని రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో కొనసాగుతున్నాయి. కార్తీక మాసాన్ని పురష్కరించుకుని 9వ రోజైన గురువారం గ్రామానికి చెందిన మాతం శెట్టి గణపతి దంపతులు ఆలయ అర్చకులు శివమూర్తి స్వామి, సిద్దయ్య స్వాములు మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఆలయంలో కొలువున్న ఆంజనేయస్వామి, శివలింగాలకు పూల దండలతో అలంకరించి రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భక్తులకు అర్చకులు శివమూర్తిస్వామి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు చేశారు.



భారత్ జోడో యాత్రకు తరలుతున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

## భారత్ జోడోయాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**జహీరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర సంగారెడ్డి జిల్లాకు చేరుకోవడంతో గురువారం యాత్రలో పాల్గొనేందుకు జహీరాబాద్ నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. నియోజకవర్గంలోని జహీరాబాద్, న్యాల్‌కల్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి మండలాల్లోని ఆయా గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో పార్టీకి, రాహుల్ గాంధీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి డాక్టర్ జెట్టి గీతారెడ్డి ఆధ్వర్యంలో ఆయా మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షులు గిరధర్‌రెడ్డి, ఆయ మండలాల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, రామలింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మక్సూద్,హనుమంత్‌రావు పాటిల్, కండెం నర్సింలు తదితరులు ఉన్నారు.

**న్యాల్‌కల్ నుంచి..**



భారత్ జోడో యాత్రకు తరలుతున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**న్యాల్‌కల్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రలో పాల్గొనేందుకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండంగారి తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. కార్యక్రమానికి తరలివెళ్లిన వారిలో న్యాల్‌కల్, హద్నూర్ సొసైటీ చైర్మన్లు సిద్దలింగయ్యస్వామి, ఎక్కెల్లి జగన్నాథ్‌రెడ్డి, నాయకులు మైబు పటేల్, ముంగి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**ఝరాసంగం నుంచి..**



భారత్ జోడో యాత్రకు తరలుతున్న కాంగ్రెస్ శ్రేణుల దృశ్యం

**ఝరాసంగం, నవంబరు 3, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర సంగారెడ్డి జిల్లాకు చేరుకోవడంతో గురువారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు.

## మల్గిలో సప్తహా భజన కార్యక్రమాలు

**న్యాల్‌కల్, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని మల్గి గ్రామ శివారులోని కొండగట్టుపై కొలువున్న శ్రీశ్రీశ్రీ నవనాథ్ సిద్దలింగేశ్వర దేవాలయంలో ఈనెల 21వ తారీఖు నుంచి వారం రోజుల పాటు సప్తహా భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహాయోగిని జగదీశ్వరి మాత, ఆలయ కమిటి బాధ్యులు పేర్కొన్నారు. సప్తహా భజన కార్యక్రమాలను పురష్కరించుకుని ఆలయంలో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి బాధ్యులు మాట్లాడుతూ సప్తహా భజన కార్యక్రమాలకు సంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. నవంబరు 27వ తేదీ వరకు ఆలయంలో నిర్వహించే భజన, కీర్తనలు జరుగుతాయన్నారు. ఉత్సవాలకు శ్రీశ్రీశ్రీ మల్గినాథ్ మహారాజ్‌మల్లయ్య ముత్య నీర్గుడి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. భజన కార్యక్రమం విజయవంతంగా ముగసేలా తగు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దలింగయ్యస్వామి, సిద్దారెడ్డి, పుండ్లిక్‌రావు పాటిల్, కిషోర్, ఎన్కతల నర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మేదపల్లిలో ఉపాధి పనులపై సమీక్ష

**ఝరాసంగం, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని మేదపల్లి గ్రామంలో ఉపాధి హామి పథకంలో చేపట్టే పనులపై గురువారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షలో గ్రామంలో ఉపాధి పనులను చేసుకునే తీరుపై ఉపాధి ఏపిఓ రాజ్‌కుమార్ గ్రామస్థులకు అవగాహన కల్పించారు. రైతులు తమ వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేందుకు దారులు, చెరువుల్లో పూడిక తీత పనులు, భూముల వద్ద కాల్వలను నిర్మించుకోవడం లాంటి పనులు చేసుకునే అవకాశాలు ఉంటాయన్నారు. పండ్ల తోటలు పెంచుకోవాలనే రైతులు ధరఖాస్తు చేసుకోవాలని, పండ్ల తోటలను పెంచుకునేందుకు ప్రభుత్వం రాయితీలను అందచేస్తుందన్నారు.



మేదపల్లిలో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

## రోడ్డు డివైడర్‌కు ఢీకొని వ్యక్తి మృతి

**జోగిపేట, నవంబర్ 03,ప్రభాతవార్త:** జోగిపేటలో రోడ్డు డివైడర్‌కు ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన జోగిపేటలో గురువారం నాడు మధ్యాహ్నం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పుల్కల్ మండలం ఇసోజిపేటకు చెందిన చాకలి మల్లే శం 45 గురువారంనాడు మధ్యాహ్నం ఏడుపాయలకు వెళ్తున్న సందర్భంలో జోగిపేటలో డివైడర్‌ను ఢీ కొట్టి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే అతనిని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ఆయన మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులకు కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## పాఠశాలను పరిశీలించిన ఎంపిడిఓ



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ

**నాగల్‌గిద్ద, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని ముక్తాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను మండల అభివృద్ధి అధికారి షజీలుద్దీన్ గురువారం పరిశీలించారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎంపిడిఓ పరిశీలించారు. కొనసాగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగదీష్, ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## మూసేసిన డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లు తెరిపించేలా చర్యలు

**ఇరిగేషన్ డిప్యూటి ఇఇ రమాదేవి**

**జోగిపేట, నవంబర్ 03,ప్రభాతవార్త:** అందోలు చెరువు ఆయకట్టు కింద వెంచర్లు ఏర్పాటవుతున్న సందర్భంలో ఇప్పటికే చెరువుకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లు మూసివేస్తుండటం, మరి కొన్ని మూసివేసే ప్రయత్నాలు జరుగుతన్న విషయంలో అన్ని డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లను తిగిరి తీయించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అందోలు డివిజన్ ఇరిగేషన్ డిప్యూటి ఇఇ రమాదేవి తెలిపారు. గురువారంనాడు ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ అందోలు చెరువుకింద ఆయకట్టు భూముల్లో ఏర్పాటవుతున్న వెంచర్లకు తమ శాఖ నుంచి ఎలాంటి ఎన్‌వోసీలు ఇవ్వలేదని, మూసివేసిన డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లు తెరవాలని మూడు వెంచర్లకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయితే ఈ విషయాన్ని ఇరిగేషన్ ఇఇ దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన చర్యలను చేపడతామని, ఇరిగేషన్ ఛానళ్లు ఎవరు మూసివేసినా చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిఎంహెచ్‌ఓ



పిహెచ్‌సిని పరిశీలిస్తున్న డిఎంఆండ్‌హెచ్‌ఓ

**నాగల్‌గిద్ద, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డిఎంహెచ్‌ఓ తనిఖీ చేసినట్లు ఆస్పత్రి వైద్యురాలు ఉషారాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆస్పత్రిలో చికిత్స అందుకుంటున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారన్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులతో ఆరా తీశారన్నారు. కరస్‌గుత్తి పిహెచ్‌సిని 30 పడకల ఆస్పత్రికి అప్‌గ్రేడ్ చేయనున్నట్లు ప్రకటించారన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్య సిబ్బంది అనురాధ, గిరికుమార్, గురుస్వామి తదితరులు ఉన్నారు.

## రాజ్‌గోపాల్‌రెడ్డి గెలవాలని సిద్దివినాయకుడికి బిజెపి నాయకుల పూజలు

**న్యాల్‌కల్, నవంబరు 3, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మునుగోడు శాసన సభ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి శాసన సభ్యులుగా విజయ దుందుబి మోగించేలా ఆశీర్వచనాలు అందించాలంటూ భారతీ జనతా పార్టీ నాయకులు గురువారం మండలంలోని రేజింతల్ గ్రామ శివారులో స్వయంభూవుగా కొలువురీని నిత్య పూజలందుకుంటున్న శ్రీ సిద్దివినాయక ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మోహన్‌రావు జ్యోషి మునుగోడులో బిజెపి అభ్యర్థి విజయం సాధించేలా దీవించాలని వేద మంత్రాలు వల్లిస్తూ సిద్దివినాయకుడికి హారతి అందచేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఏక్‌నాథ్ పాటిల్, ప్రదాన కార్యదర్శి మల్లేశం, ఓబిసి మోర్చా నాయకులు సుధీర్ బండారి, మండల నాయకులు ప్రభు చారి, బిజెవైఎం నాయకులు నర్సింలు, వాసు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు